క్లుప్తంగా

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి దుస్తులు పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి కొండపల్లి సాంబమూర్తి మాట్లాడుతూ, 717 మంది మహిళా, పురుష కార్మికులకు దుస్తులు పంపిణీ చేశామన్నారు. అనంతరం రెండు వాటర్ ట్యాంకులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఇన్‌చార్జ్ ఈఈ దక్షిణామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి మందిరంలో ప్రత్యేక పూజలు



సత్యసాయి మందిరంలో భజనలు చేస్తున్న భక్తులు

డెంకాడ: భగవాన్ సత్య సాయిబాబా అవతార్ ప్రకటన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక సత్య సాయిబాబా మందిరంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం నగర సంకీర్తన చేపట్టారు. కార్యక్రమంలో సత్య సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దుర్గమ్మకు విశేష పూజలు



అమ్మవారి సన్నిధిలో ఏర్పాటు చేసిన 108 కళశాలు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని రామతీర్థంలో ఏర్పాటు చేసిన దేవీ మంటపంలో శుక్రవారం 108 కళశాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భవానీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆధ్మాత్మిక వాతావరణం నెలకొంది.

వరి పంట పొలాల పరిశీలన



బూరాడపేటలో మల్టీకేను పిచికారీ చేయిస్తున్న ఏడీఏ కోటేశ్వరరావు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని చంద్రంపేట, టెక్కలి బూరాడపేట, పారసాం గ్రామాల్లో ఏడీఏ ఎన్. కోటేశ్వరరావు శుక్రవారం పర్యటించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా తడులు అందక ఎండిపోతున్న వరి పొలాను పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. ఎండిపోతున్న వరి పొలాల్లో ఎకరాకు రెండు కిలోల చొప్పున మల్టీ కే పిచికారీ చేయాలని సూచించారు. పలుచోట్ల పాముపొడ తెగులు, దోమపోటును గుర్తించి చేపట్టాల్సిన నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓ పూర్ణిమ, ఏఈఓ మహేష్, వీఏఏ వేణు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించండి

నెల్లిమర్ల రూరల్: ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు అన్నారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌ను శుక్రవారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధిక మోతాదులో రసాయన ఎరువుల వినియోగం వల్ల మానవ ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. సేంద్రియ ఎరువులనే వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం

డెంకాడ: పెదతాడివాడ జంక్షన్ సమీపంలో గల బహిరంగ ప్రదేశంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరగనున్న సమావేశానికి వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఇతర నేతలు హాజరవుతారని పేర్కొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజలకు శ్రీరామరక్ష

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



నెల్లిమర్ల రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స

విజయనగరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజారోగ్యానికి శ్రీరామరక్షగా నిలుస్తోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నగరంలోని 19వ డివిజన్ లంకాపటంం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఇప్పటివరకు నగరంలో 8,500 మంది వరకు ఉచిత వైద్య సేవలు పొందారని చెప్పారు. కార్పొరేటర్ పొట్నూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ, తమ డివిజన్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి విచ్చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకురాలు పొట్నూరు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ వైద్యం... అదే జగనన్న లక్ష్యం

విజయనగరం రూరల్: రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఉచితంగా వైద్యం అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మలిచర్ల సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని



విజయనగరం: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మందులను పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

తీసుకువచ్చారని.. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొసర నిర్మల, మండల ప్రత్యేకాధికారి అరుణకుమారి, ఎంపీడీఓ డి.తిరుపతినాయుడు, మలిచర్ల, సుంకరిపేట గ్రామ సర్పంచ్‌లు తుమ్మగంటి రమాకుమారి, సువ్వాడ రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకులు టి.బంగారునాయుడు, సన్నిబాబు, ఎస్.దుర్గరాజు, సచివాలయ సిబ్బంది, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనూహ్య స్పందన

విజయనగరం ఫోర్ట్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని డీసీహెచ్‌ఎస్ బి.గౌరీశంకర్, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ ఉప్పు అప్పలరాజు అన్నారు. స్థానిక లంకాపట్నం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ, రోగులకు అవసరమైన వైద్య పరీక్షలతో పాటు అవసరమైన చికిత్స, మందులు అందజేయడం జరుగుతోందన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం..

పూసపాటిరేగ: రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని తిప్పలవలస సచివాలయంలో పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా 55 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకుని, అవసరమైన వారు మందులు తీసుకున్నారు. కంటివెలుగు పథకంలో భాగంగా అవసరమైన వారికి ఎమ్మెల్సీ సురేష్‌బాబు కళ్లద్దాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేదవాడి ఆరోగ్యానికి రక్షణగా జగనన్న ఆరోగ్య సురక్ష నిలుస్తోందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఎన్. సత్యనారాయణరాజు, ప్రజాప్రతినిధులు



పూసపాటిరేగ: హెల్త్ ఫైల్ అందజేస్తున్న ఎమ్మెల్సీ సురేష్‌బాబు, తదితరులు

మహంతి జనార్దనరావు, దాడిశెట్టి త్రినాథరావు, వాసుపల్లి అప్పన్న, వాసుపల్లి రాము, ఎంపీడీఓ ఎం. రాధిక, తహసీల్దార్ ఇ. భాస్కరరావు, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, వైద్యులు రాజేష్‌వర్మ, భాగ్యరేఖ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం..

నెల్లిమర్ల రూరల్: ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పైసా ఖర్చు లేకుండా ఖరీదైన వైద్యం అందరికీ అందుబాటులోకి తేవాలన్న తలంపుతోనే ముఖ్యమంత్రి జగనన్న ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం నాయుడు, ఎంపీడీఓ రామారావు, వైద్యులు సాయి నందిని, సాయిరాం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



భోగాపురం: ముంజేరులో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు



విజయనగరం ఫోర్ట్: అంగన్‌వాడీ స్టాల్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ గౌరీశంకర్, డాక్టర్ అప్పలరాజు



విజయనగరం రూరల్: స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు, తదితరులు

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

భోగాపురం: ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష శ్రీరామరక్షగా నిలుస్తోందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని ముంజేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైస్ సర్పంచ్ పిడుగు ఆదినారాయణ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో పడాల భానుప్రకాష్, పిడుగు రాంబాబు, తహసీల్దార్ చింత బంగార్రాజు, ఎంపీడీఓ నీలం అప్పలనాయుడు, ఎంఈఓ-2 బి చంద్రమౌళి, వైద్యులు తిరుపతిస్వామి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రమ్యశ్రీ, సత్యవతి, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: సమాజాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 12వ డివిజన్ బుంగవీధిలో వైజాగ్ ఆల్ఫా రౌండ్ టేబుల్ 305 ఆధ్వర్యంలో నిర్మించిన నూతన తరగతి గదులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శుక్రవారం ప్రారంభించారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో పరిస్థితిని స్థానికులు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి దృష్టికి తీసుకురాగా... ఆయన విషయాన్ని వైజాగ్ ఆల్ఫా రౌండ్ టేబుల్ 305 ప్రతినిధులకు తెలియజేశారు. దీంతో వారు సౌత్ ఇండియా షాపింగ్ మాల్, జీఆర్ ఇన్ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో రెండు గదులను నిర్మించారు. గదులను ప్రారంభించిన కోలగట్ల మాట్లాడుతూ, సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. కార్పొరేటర్ రేగాన రూపాదేవి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి విద్యార్థులకు అవసరమైన నూతన భవనాలను ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. వైజాగ్ ఆల్ఫా రౌండ్‌టేబుల్ ప్రతినిధులు అయ్యన్నపేట, కాటవీధి ప్రాంతాలలో కూడా అదనపు తరగతి గదులను నిర్మించారని తెలిపారు. వైజాగ్ ఆల్ఫా రౌండ్ టేబుల్ 305 చైర్మన్ సత్యదేవ్ మాట్లాడుతూ, శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలను పునర్నిర్మించడమే ధ్యేయంగా తమ సంస్థ అనేక ప్రాంతాలలో భవనాలను నిర్మిస్తోందన్నారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్ కౌశిక్, రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ రవివర్మ, భువన్, కార్పొరేటర్ గుజ్జల నారాయణరావు, అల్లు చాణిక్య, డొంకాడ పద్మావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు బొంగ భానుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



నూతన తరగతి గదులను ప్రారంభిస్తున్న కోలగట్ల, తదితరులు

దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో కోలగట్ల..

విజయనగరం: నగరంలోని పెద్ద చెరువు ఒడ్డున వెలసిన శ్రీ విజయసాగర దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో హెల్పింగ్ హ్యాండ్స్, హిజ్రాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవ రాత్రి ఉత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. శుక్రవారం రాత్రి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇన్‌చార్జ్ ఈఓపీఆర్‌డీగా రమణ

నెల్లిమర్ల: నెల్లిమర్ల ఇన్‌చార్జ్ ఈఓపీఆర్‌డీగా ఎర్ర రమణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొండవెలగాడ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న రమణకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఇంతవరకు ఇక్కడ ఈఓపీఆర్‌డీగా పనిచేసిన హెచ్. భానోజీరావుకు అనకాపల్లి బదిలీ జరిగింది.

ఆకట్టుకున్న ప్రవచనం..

విజయనగరం టౌన్: రామానారాయణంలో రాజాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న హైందవి చేసిన సరస్వతీ వైభవం ఆధ్యాత్మిక ప్రవచనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శరన్నవ రాత్రులను పురస్కరించుకుని అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తారని, శుక్రవారం అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారన్నారు. ఆలయ నిర్వాహకులు ఆమెను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.

టీడీపీ నాయకుల మాటలు నమ్మకండి..

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల రూరల్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ నేపథ్యంలో టీడీపీ నాయకులు మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని.. వారి మాటలను నమ్మవద్దని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు తప్పు చేశారు కాబట్టే జైలుకెళ్లారన్నారు. స్కిల్ స్కామ్‌లో వేల కోట్ల ప్రజాధనం దోచుకున్నారని ఆరోపించారు. ప్రజాధనాన్ని దోచుకుతినడంలో చంద్రబాబు సిద్ధహస్తుడని.. ఇన్నాళ్లు వ్యవస్థలను తన చేతిలో పెట్టుకొని శిక్షల నుంచి తప్పించుకున్నాడన్నారు. దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ఆర్థిక నేరానికి పాల్పడిన చంద్రబాబును జైలుకు పంపిస్తే టీడీపీ, జనసేన నేతలు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సానుభూతి కోసం రోజుకో వింత కార్యక్రమాలు చేపడుతున్నారని మండిపడ్డారు. అయితే ఏ కార్యక్రమానికి కూడా ప్రజా స్పందన రావడం లేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

సుబ్రహ్మణ్య దేవస్థానంలో ప్రత్యేక పూజలు



సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో పుస్తక పూజలు చేస్తున్న విద్యార్థులు

విజయనగరం టౌన్: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కంటోన్మెంట్ గూడ్స్‌షెడ్ వద్దనున్న సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ పద్మావతి, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రెయ్యి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసాలతో పాటు విద్యార్థులతో పూజలు చేయించారు. అనంతరం పిల్లలకు నోటుబుక్స్, పెన్నులు, చాక్లెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు సోమశేఖర శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా కొత్త దుప్పాడలో కొలువైన దుర్గాదేవి సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకుడు మూర్తి ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలందరిపై అమ్మ కరుణ

- జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



దుర్గాదేవి విగ్రహాన్ని మజ్జి శ్రీనివాసరావుకు అందజేస్తున్న నిర్వాహకులు

విజయనగరం: ప్రజలందరిని తన చల్లని చూపులతో కాపాడే దుర్గాదేవి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని జిల్లా పరిషత్ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. నగరంలోని వైఎస్సార్ జంక్షన్ వద్ద గల దుర్గా మల్లికార్జున ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రాన్ని పురష్కరించుకుని సరస్వతీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని మజ్జి శ్రీనివాసరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీనివాసరావుకు దుర్గాదేవి విగ్రహాన్ని బహూకరించారు. అలాగే నగరంలోని 40వ డివిజన్ బొగ్గులదిబ్బ వద్ద నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ అవనాపు విక్రమ్ పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో హేమంత్, ఈశ్వరరావు, రాము, దినేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.



బొగ్గులదిబ్బలో నిర్వహిస్తున్న వేడుకల్లో పాల్గొన్న అవనాపు విక్రమ్

స్టాపర్లు, సైన్‌బోర్డుల వితరణ

విజయనగరం క్రైమ్: పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సంబంధించి నాగార్జున సిమెంట్స్ యాజమాన్యం స్వచ్ఛందంగా 50 స్టాపర్లు, సైన్‌బోర్డులను ట్రాఫిక్ డీఎస్పీ డి.విశ్వనాథ్‌కు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణం శరవేగంగా విస్తరించడం, వాహనాల సంఖ్య గతంలో కంటే ఎక్కువ కావడంతో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రమాదాల నియంత్రణలో భాగంగా ట్రాఫిక్ స్టాపర్లు, సైన్‌బోర్డులు చాలా అవసరమన్నారు. భవిష్యత్‌లో నాగార్జున సిమెంట్స్ యాజమాన్యం మరింత సహకారమందించాలని కోరారు. కార్యక్రమంలో తేజ, ఎస్సై ఏఎం.రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

కామాక్షి అమ్మవారికి సారె



విజయనగరం: బొండాడవీధిలో గల మహాగణపతి కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి వారి దేవాలయంలో దసరా ఉత్సవాలు గనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కామాక్షి అమ్మవారికి రెండు వందల మంది మహిళలు శుక్రవారం సారె సమర్పించారు. ఈ సందర్భంగా పాలకమండలి అధ్యక్షుడు అప్పలబత్తుల సోమరాజు మాట్లాడుతూ, అక్టోబర్ 15వ తేదీ నుంచి దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆలయ ప్రధాన అర్చకుడు రలక్కోజు ఓంకార ఆచార్య సిద్ధాంతి మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి కుంకుమార్చనలు, విశిష్ట పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాలక మండలి గౌరవ అధ్యక్షుడు నాగమల్లి లోకనాథ గణపతిరావు, గంగాధారాచారి, కాకినాడ వెంకటరమణ, శశిభూషణరావు, వరహాచారి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి అలంకరణలో దుర్గమ్మ



విజయనగరం టౌన్: సరస్వతీ దేవిగా దుర్గాదేవి



నెల్లిమర్ల రూరల్: కొత్తపేట ఆలయంలో సరస్వతీదేవి అలంకరణలో దుర్గమ్మ



నెల్లిమర్ల రూరల్: బూరాడపేటలో సరస్వతీదేవి అలంకరణలో బాల త్రిపుర సుందరీ

విజయనగరం టౌన్: పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్దనున్న వనంగుడి ఆవరణలో కొలువైన దుర్గాదేవి సరస్వతీదేవి అలంకరణలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వేద పండితుడు వెలువలపల్లి నరసింహమూర్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ చక్ర కుంకుమార్చనలు చేపట్టారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వాడవాడలా...

నెల్లిమర్ల రూరల్: మండలంలోని కొత్తపేట శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణస్వామి ఆలయంతో పాటు బూరాడపేట బాలత్రిపుర సుందరీదేవి ఆలయాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి, కుంకుమార్చనలు చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల మదిలో జగనన్న..

- వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కోలగట్ల కృష్ణారావు, ఎంపీపీ అప్పలనాయుడు



లబ్ధిదారునికి బుక్‌లెట్ అందిస్తున్న కోలగట్ల కృష్ణారావు, ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: అవినీతికి తావులేకుండా, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల మదిలో నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కోలగట్ల కృష్ణారావు, విజయనగరం ఎంపీపీ అప్పలనాయుడు అన్నారు . మండలంలోని మలిచర్లలో శుక్రవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కోలగట్ల కృష్ణారావు, ఎంపీపీ అప్పలనాయుడు, తదితరులు ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించారు. రూ. 16 లక్షలతో గ్రామానికి ప్రధాన రహదారి నిర్మించడంతో పాటు ఇతర వీధుల్లో సీసీ రోడ్లు, సచివాలయ భవనం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ కేంద్రం, నాడు- నేడుతో జెడ్పీ ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దిన విధానాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డి.తిరుపతినాయుడు, వైస్ ఎంపీపీ కొసర నిర్మల, సర్పంచ్ తుమ్మగంటి రమాకుమారి, పార్టీ నాయకులు కొసర సన్నిబాబు, తుమ్మగంటి బంగారునాయుడు, సువ్వాడ దుర్గరాజు, పార్టీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.